WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguiyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 128 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 97009 59506



## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

## పోరాట స్ఫూర్తితో
# ఆధునిక తెలంగాణ





- ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం
- అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- ఆ చరిత్ర, ఉద్యమాల ఫలాలు ప్రజల్లో కనిపించాలి
- రైతుకు భరోసా ఉండాలి.. మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి
- యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి
- నిజాం పాలనలో పలు రంగాల్లో హైదరాబాద్ పురోగతి
- ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి ప్రసంగం

హైదరాబాద్

అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజా పాలనకు పునాదులని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'సెప్టెంబర్ 17 మనకు గతాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు. మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు. నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక ఘట్టం. సకల జనుల ఉద్యమం, ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఇప్పుడు ఆ చరిత్ర, ఆ ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి. రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి. పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి. యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి. అభివృద్ధి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికీ చేరాలి. చరిత్రను మరిచిపోం. చరిత్ర దగ్గరే ఆగిపోం. ఆ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో... తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం'అని అన్నారు. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార - మిగతా 7లో

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




## నాటి అసంఖ్యాక సవాళ్లకు
# హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం




- ఇదో రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథ
- దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఓ కీలక ఘట్టానికి ముగింపు
- ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, సామాన్య పౌరుల భాగస్వామ్యం
- జాతీయ సమగ్రతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం గుర్తుచేస్తుంది
- హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

హైదరాబాద్

విభిన్న రాజకీయ పరిస్థితుల నడుమ ఎన్నో సంఘర్షణలకు గురైన ప్రజలను ఏకతాటి పైకి తేవడంలో ఒక నవ స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబిస్తుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. ఈ పరిణామాలను రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథగా ఆయన అభివర్ణించారు. ప్రతి పౌరుడికీ సమాన స్థాయినిచ్చే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య సౌధం నిర్మించే దిశగా నిరంతర, బృహత్తర ప్రక్రియ కొనసాగిందని అన్నారు. హైదరాబాద్ విమోచన నేపథ్యంలో సాగిన ప్రజా ఉద్యమాన్ని ఆయన కొనియాడారు. ఆనాడు విద్యార్థులు, మేధావులు, - మిగతా 7లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

# డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

**పట్టభద్రుల ఎన్నికల కోసం గతంలో ఓటున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి**



- గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు కోసం ఈనెల 20న ఈసీ పబ్లిక్ నోటీసు
- నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ
- గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందే

హైదరాబాద్

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డితో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయనున్నారు. ఈనెల 28న పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటు నమోదు కోసం పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది. గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందేనని ఎన్నికల కమిషన్ స్పష్టం - మిగతా 7లో

## మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదు
- 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం
- ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత
- తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం



# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్

**బాలానగర్, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ బ్రిడ్జి రహదారి వద్ద, మాధవి నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అదే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫతేనగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో కాంచి మహేందర్ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో



మరింత కాలం దేశానికి సేవలందించాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే శక్తిని అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసీర్, బాలేష్, సురేష్,



అశోక్, శివ, అరవింద్, రవి, రాధేశ్యామ్, ఉష, సునీత, లక్ష్మి, రఘు, వినీత్, కమల్, రాజు, బాలరాజ్, శ్రీనివాస్, గోపాల్, బన్నీ తదితర ఫతేనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో వేడుకగా 'ప్రజాపాలన దినోత్సవం... లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు**

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**బాలానగర్, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాలానగర్ డివిజన్‌లో ఉత్సాహంగా సాగింది. సెప్టెంబర్ 17 'ప్రజాపాలన దినోత్సవం' పురస్కరించుకుని బాలానగర్ ప్రధాన రహదారిపై కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్-చార్జ్, ఖమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వినాయకనగర్ రేషన్ షాప్ వద్ద ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి సులభంగా, వేగంగా అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, అక్రమాలకు తావులేకుం



డా సురక్షితమైన, ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఈ కార్డులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు: ఏఎస్ఓ కళ్యాణ్**

ఏఎస్ఓ కళ్యాణ్ కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. దీనిద్వారా అదనంగా 61.09 లక్షల మందికి ఆహార భద్రత లభించిందన్నారు. కొత్త కార్డుల మంజూరుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకుందని, తద్వారా మొత్తం 3.42 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి చేకూరనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధుమోహన్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎరుపుల మహేందర్, సదా గౌడ్, జల్లా శివ, బి.ఎస్.ఎస్. కుమార్, రేణుక, పద్మావతి, శ్వేత, ఊర్మిళ, సాయి భారతి, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరి నగర్ (మూసాపేట్ )లో ఘనంగా వినాయక ఉత్సవాలు

**తెలుగు జ్యోతి రావజ్ 17 హైదరాబాద్ మూసాపేట:**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట శ్రీహరి నగర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీహరి నగర్‌లో గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో మండపం పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా రాసమల్ల సంతోష్ కుమార్, రాసమల్ల సుధాకర్, రాసమల్ల నర్సింగరావు, బొద్దుపల్లి గోవింద చారి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిం చేందుకు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు సమన్వయం తో ఏర్పాట్లు చేశారు.

**ఈ ఆదివారం ప్రత్యేకంగా అన్నదానం**

వినాయక ఉత్సవాల్లో భాగంగా ఈ ఆదివారం శ్రీహరి



నగర్‌లో ప్రత్యేక అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ప్రసాదంగా భోజనం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను కమిటీ సభ్యులు చేపడుతున్నారు.
అన్నదానం కార్యక్రమం ద్వారా భక్తి, సేవాభావాన్ని చాటడంతో పాటు కాలనీ వాసుల మధ్య సోదరభావం, ఐక్యత మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శ్రీహరి నగర్ వినాయక ఉత్సవాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా కాలనీ




ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక, సామాజిక వేడుకగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో కాలనీ వాసుల భాగస్వామ్యం, యువత ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాల్లో పాల్గొంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కాలనీ వాసుల సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆదివారం నిర్వహించనున్న అన్నదానం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# శ్రీహరి నగర్ ఎస్.ఎల్. గణపతి టవర్స్‌లో ఘనంగా వినాయక ఉత్సవాలు

**తెలుగు జ్యోతి రావజ్ 17 మూసాపేట హైదరాబాద్:**

మూసాపేట శ్రీహరి నగర్‌లోని ఎస్.ఎల్. గణపతి టవర్స్‌లో 2011 సంవత్సరం నుంచి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.
వినాయక చవితి రోజున ప్రారంభమయ్యే ఉత్సవాలు, హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్ణయించే నిమజ్జన తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలతో కొనసాగుతాయి. ఈ సముదాయంలో నివసించే సుమారు 20 కుటుంబాలు ఉత్సవాల్లో చురుకుగా పాల్గొంటూ, ఒక్కో రోజు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా భాగస్వాములవుతున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను శ్రీనివాస్ గారు సమన్వయంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం వినాయక విగ్రహాన్ని పాండే గారు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధు బాబు గారు స్పాన్సర్‌గా వ్యవహరించారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో హనుమాన్ చాలీసా కార్యక్రమం ఆధ్యాత్మిక



వాతావరణంలో విజయవంతంగా జరిగింది. ప్రతి సంవత్సరం నవరాత్రుల సందర్భంగా ఒక ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని కిషోర్ గారు స్పాన్సర్ చేస్తున్నారు. అదేవిధంగా, నవరాత్రుల సందర్భంగా నిర్వహించే భజన కార్యక్రమానికి సతీష్ గారు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. వినాయక ఉత్సవాలు, హనుమాన్ చాలీసా, అన్నదానం, భజన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా శ్రీహరి నగర్ ఎస్.ఎల్. గణపతి టవర్స్‌లో భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ఐకమత్యం మరియు





సామాజిక సేవా భావాన్ని పెంపొందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతిని పూజించడం అభినందనీయం






**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను పూజించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి అన్నారు. వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 19సి బ్లాక్ లో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి వారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ, ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, నరేందర్ గుప్తా, డాకురి అక్కిరెడ్డి, స్వామి, నాగరాజు, పవన్ కుమార్, సంతోష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేష్, రాజు ఇతర నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందింప చేస్తుంది



**బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :**

బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజు నగర్‌లో శ్రీ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ విశ్వకర్మ భగవానుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ యజ్ఞం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను చాటుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జయరాములు చారి, బాలకృష్ణ చారి, మొనప్ప చారి, కృష్ణ చారి, ప్రభాకర్ చారి, బ్రహ్మయ్య చారి, దత్తాత్రి చారి, అనిల్ చారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెరిపోతుల రవీందర్ రావు, కె ఎస్ ఎన్ రెడ్డి, సుజాత గౌడ్, రంగంపేట్ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం

**బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :**



తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ జెండాను బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందినటువంటి రోజు సెప్టెంబర్ 17 వ రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చి దేశ ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిజామాధీనంలో బందీలైన పరిస్థితి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో అప్పటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబ్ మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారత్ లో అంతర్భాగం చేసి ప్రజలకు విముక్తి కల్పించి స్వేచ్ఛ వాయువులను అందించారని అన్నారు. అందుకే తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# తండాల అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడికి కృతజ్ఞతగా...

ప్రతి తండాలో మార్మోగిన కేసీఆర్ నామస్మరణ...
సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలం .
గిరిజన తండాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన గిరిజన సోదర సోదరీమణులు.
సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పిలుపుతో కొండాపూర్ మండలం తండాలో గిరిజన సోదరులు.
కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ,తెలంగాణ ఉద్యమ సమయంలో గిరిజనల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఇచ్చిన హామీలలో భాగంగా తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా అనేక తండాలకు స్థానిక పాలనలో ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలంగాణ ప్రభుత్వ పత్రాల ప్రకారం వందలాది గిరిజన తండాలు స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి అన్నారు.

**తాండ అంటే కేవలం నివాస ప్రాంతం కాదు, తండా కూడా ఒక గ్రామమే....**

గిరిజనులకు కూడా తన గ్రామం పై హక్కు ఉండాలి....

**తన గ్రామానికి తన పాలన ఉండాలి....**

అనే ఆలోచనతో తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేసుకుంటూ గిరిజన సోదరులు ఈ కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించారు.. తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గ్రామపంచాయతీ భవనాలు, తాగునీటి సదుపాయాలు, దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చినట్లు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ తెలిపారు. అంతేకాదు గిరిజన బిడ్డ చదువు మధ్యలో ఆగకూడదు, పేదరికం కారణంగా విద్యకు దూరం కాకూడదు..

అనే లక్ష్యంతో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.

**ఈ అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ..**

శివన్న గూడెం సర్పంచ్, సంగారెడ్డి జిల్లా సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షులు, వినోద్ కుమార్ నాయక్ ,మాట్లాడుతూ మా తాండాలకు గుర్తింపు ఇచ్చినందుకు మా పిల్లలకు విద్యకు అవకాశం కల్పించినందుకు, మా గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించినందుకు, మా గిరిజన సమాజం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

గిరిజన సోదరులు తమ అభిమానాన్ని, కృతజ్ఞతా భావాన్ని చాటి చెప్పారు.

**ఇది కేవలం పాలాభిషేకం కాదు..**

ఇది ఒక కృతజ్ఞతా భావానికి ప్రతీక..

తమ జీవితాల్లో గిరిజన మార్పులను గుర్తు చేసుకుంటూ తండాల్లోని గిరిజన సోదరులు ఒకే మాట చెబుతున్నారు. మా తాండాలకు గుర్తింపు ఇచ్చిన నాయకత్వాన్ని మేము మర్చిపోము అంటున్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, తండాల అభివృద్ధి, విద్య, మౌలిక వసతుల కోసం జరిగిన కృషికి గుర్తుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు అన్ని గిరిజన తండాల్లో ఐక్యతను చాటి చెప్తాం అన్నారు.

గిరిజన సోదరుల గుండెల్లో నిలిచిన నాయకుడు కల్వకుంట చంద్రశేఖర రావు అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అనే కొని ఆడారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటూ చేపట్టిన పాదయాత్ర కు స్వాగతం పలికిన జగ్గారెడ్డి

రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్న హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు ను సంగారెడ్డి లో ఘనంగా సన్మానించిన జగ్గారెడ్డి





పాదయాత్ర అడుగడుగునా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారు దేశం కోసం రాహుల్ కుటుంబం చేసిన త్యాగాలను సామాన్య ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయందేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మన ముందున్న లక్ష్యంఇప్పటికే 4 రాష్ట్రాల్లో 1590 కిలోమీటర్లు నడిచి వేలాది మందిని స్వయంగా కలిశారు.. కాశ్మీర్ కు చేరుకునే వరకు లక్షల మందిని కలుస్తారుపాదయాత్ర పూర్తికాగానే వెంకటేశ్వర్లును తీసుకెళ్లి స్వయంగా నేనే రాహుల్ గాంధీని కలిపిస్తాను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో ఒంగోలుకు చెందిన ఏపీ హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వర్లు చేపట్టిన పాదయాత్ర గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాదయాత్రకు స్వాగతం పలికి, పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నది దేశం లోని సామాన్య ప్రజలందరి అభిప్రాయం అని, అదే వెంకటేశ్వర్లు పాదయాత్ర లో సైతం వ్యక్తం అవుతుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. వెంకటేశ్వర్లు ఇప్పటివరకు నాలుగు రాష్ట్రాల మీదుగా సుమారు 1,590 కిలోమీటర్ల మేర పాదయాత్ర పూర్తి చేశారని తెలిపారు. తన ప్రయాణంలో భాగంగా హోటళ్లు, రహదారుల వెంట ఉన్న టీ స్టాళ్లు, పొలాలు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో సామాన్య ప్రజలను కలుసుకుంటూ వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 30 వేల మందిని కలిసిన వెంకటేశ్వర్లు తన పాదయాత్ర అనుభవాలను తనతో పంచుకున్నారని జగ్గారెడ్డి తెలిపారు. దేశ ప్రజలతో మాట్లాడినప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోందని వెంకటేశ్వర్లు చెప్పారని అన్నారు.కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన ఈ పాదయాత్ర మొత్తం సుమారు 4,500 కిలోమీటర్ల మేర కొనసాగుతుందని, ఈ ప్రయాణంలో రెండు లక్షలకు పైగా ప్రజలను కలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు జగ్గారెడ్డి వివరించారు.దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలు, దేశం కోసం ఆయన కుటుంబం చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ వెంకటేశ్వర్లు ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశ ప్రజలు సంతోషంగా, సంక్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టారని పేర్కొన్నారు.పాదయాత్ర పూర్తయిన అనంతరం వెంకటేశ్వర్లును స్వయంగా తీసుకెళ్లి రాహుల్ గాంధీని కలిపిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కీలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్భ్రాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్కులు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్జో హెల్త్కేర్, రోమ్సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

## సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ గణపతి వేడుకల్లో అలరించిన సంగీత విభావరి






భక్తి గీతాలు ఆలపించిన సినీ నేపథ్య గాయకులు
మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడిన జగ్గారెడ్డి

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను అలరించారు. అంతకుముందు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గణపతి మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడారు. ఓవైపు భక్తి గీతాలు మరోవైపు భజన పాటలతో రామ్ మందిర్ ప్రాంతం మార్మోగింది. గురువారం తెల్లవారుజాము వరకు ఈ సంగీత విభావరి కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయా రెడ్డి పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి.





సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి టౌన్ న్యూస్..జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ సమైక్యతను సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశ ప్రత్యేకత అని, కుల, మత ,ప్రాంతా, భాషలకు అతీతంగా ప్రజలంతా ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో సోదరా భావం, పరస్పర గౌరవం, సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొండల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మనోహర్ గౌడ్, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విటల్, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, రామప్ప మాజీ కౌన్సిలర్ , సర్పంచులు, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు ,మాజీ కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :

వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్, కాకతీయ కాలనీ, దత్తాత్రయ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ, శంషిగూడ డివిజన్ ప్రజలందరూ వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట లో నూతనంగా ఏర్పాటు చేస్తున్నా 120 పడకల ప్రభుత్వ దవాఖాన కు మహాకవి మఖ్దూం మొహియుద్దీన్ పేరు పెట్టాలి

కాశపాగ ఇమ్మయ్య




జోగిపేట ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్నా 120 పడకల దవాఖాన కు మహాకవి మఖ్దూం మొహియుద్దీన్ పేరు పెట్టాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారు. అందోల్ లో పుట్టిన మఖ్దూం మొహియుద్దీన్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన సుప్రసిద్ధ మహాకవిగా పేరుగాంచారన్నారు. అలాంటి మహనీయుని పేరును ప్రభుత్వ ఆసుపత్రికి పెట్టడంతో ఈ ప్రాంతానికి అంతా స్ఫూర్తినిస్తుందని అన్నారు. మఖ్దూం మొహియుద్దీన్ నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారు. ఉద్యమకారుడుగా, ఉద్యమ కవిగా, విప్లవ రచయితగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితమంతా ప్రజల పక్షాన కలమెత్తి జీవితాన్ని అంకితం చేసిన అరుదైన అజరామర ప్రజాకవి అని కొనియాడారు. మఖ్దూం మొహియుద్దీన్ కవియేగాక నాటకకర్తగా, గాయకుడుగా, నటుడుగా ప్రసిద్ధుడైన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. కార్మిక నాయకుడుగా. శాసనసభ్యుడుగా, శాసనమండలి సభ్యుడుగా, ప్రతిపక్ష నేతగా రాష్ట్రానికి సేవలందించిన రాజకీయ యోధుడు మఖ్దూం మొహియుద్దీన్ అని కొనియాడారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి టౌన్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంగారెడ్డి పట్టణంలోని 7,వ వార్డు కల్వకుంట రోడ్డులో చత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్ రావు నిర్వహించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందర్శించారు.
ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం 9వ వార్డు గొల్ల గూడెంలోని చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి సండే మార్కెట్ లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్ర యూత్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, వినాయక చవితి పూజా కార్యక్రమాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఐక్యత సోదరా భావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు.
ఎమ్మెల్యే తో పాటు మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, సంగారెడ్డి మండల అధ్యక్షుడు చక్రపాణి, బి ఆర్ ఎస్ యువత నాయకులు శ్రావణ్ రెడ్డి, మల్లేశం, వెంకటేష్ తదితరులు కాలనీ యూత్ సభ్యులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.





## వినాయక మండపాల దగ్గర జాతీయ జెండాను ఎగరవేసిన కమిటీ సభ్యులు




సంస్థాన విలీన దినోత్సవం సందర్భంగా గణేష్ మండపాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 17

కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం (హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజు) సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలోని గణేష్ మండపాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి, పూర్తి వందేమాతరం ఆలాపనతో హైదరాబాద్ సంస్థాన విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం పాలన, రజాకారుల దమనకాండకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు. భక్తితో పాటు దేశభక్తిని పెంపొందించడమే వినాయక చవితి ఉత్సవాల స్ఫూర్తి అని పేర్కొన్నారు. సూరారం ప్రాంతంలో కంది శ్రీరాములు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, పూర్తి వందేమాతరం ఆలాపనతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ పరిధిలోని 50 ప్రాంతాల్లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పిలుపు మేరకు మండపాల వద్ద జాతీయ జెండా ఎగురవేసి పూర్తి వందేమాతరం ఆలాపనతోపాటు నిజాంపై పోరాడిన అమరులను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్, కో-కన్వీనర్లు నల్ల జైశంకర్ గౌడ్, బలరాం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా




చేగూర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ మంకాల శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి న్యూస్):

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మంకాల శ్రీశైలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధులను స్మరించుకున్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని సర్పంచ్ మంకాల శ్రీశైలం, పసుల బుచ్చయ్య పేర్కొన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబ్బాల లక్ష్మయ్య, చేగూర్ ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్, చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ అన్నారం నరసింహ గౌడ్, బుగ్గ శివ శంకర్, పబ్బే శ్రీశైలం, గుండాల సాములయ్య, గుండాల జంగయ్య, బొద్ద రామకృష్ణ, జట్ట శంకరయ్య, చిర్ర నర్సమ్మ , గుండాల కుమార్, శంకరమ్మ, చేగుర్ వార్డు సభ్యులు పబ్బే పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, ఎండి ఖాలేద్, మాన్క సురేష్, సింగల్ విండో సీఈఓ వెంకటయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులను జరుపుకోవాలి




ఏసిపి నరేష్ రెడ్డి, కూకట్ పల్లి సిఐ డి స్వామి గౌడ్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథం దగ్గరికి ప్రత్యేక పూజలకు ఏసిపి నరేష్ రెడ్డి, కూకట్ పల్లి సిఐ డి స్వామి గౌడ్, ఎస్సై చంద్రశేఖర్, నర్మదా ముఖ్య అతిథులుగా హాజరై భారీ గణనాథుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏసీ పి, సిఐ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భక్తులు, మహిళలు, పిల్లలు, కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని గణనాథుని పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. కాలనీవాసులకు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు ఆఫీసర్స్ కు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు శాలువలతో సన్మానం చేసి సీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రిత్విక్, కళ్యాణ్, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సుధాకర్, ప్రసాద్, చంగల్ రెడ్డి, కెవి రావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఆంజనేయులు గౌడ్ ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శ.

ఇటీవల అనారోగ్యానికి గురైన మారేపల్లి ఆంజనేయులు గౌడ్ ను సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, ఆంజనేయులు గౌడ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఆయనను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులతో కూడా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కొండాపూర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎం, విట్టల్, కొండాపూర్ మండల కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, చింతకుంట మల్ల గౌడ్ సీనియర్ నాయకులు, అంజిరెడ్డి, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యామ్ రావు, ధన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి



మూసాపేట్ డివిజన్ లో బిఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్లతో ఎస్ఆర్ఐ ప్రక్రియపై సమీక్ష సమావేశం
మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రవణ్ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :

మూసాపేట్ డివిజన్ పరిధిలో గల ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ డివిజన్ లో బిఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్లతో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సర్ ప్రక్రియ మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు వచ్చిన ఓటర్ల ఇళ్ళకు స్వయంగా వెళ్లి, వారికి ఆ నోటీసులు ఖచ్చితంగా అందేలా చూసే పూర్తి బాధ్యతను బి ఎల్ ఓ లు బాధ్యత తీసుకోవాలని, అంతే కాకుండా, సదరు ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు వీలుగా, నోటీసులకు సమాధానంగా తిరిగి సమర్పించాల్సిన అవసరమైన అన్ని ధృవ పత్రాలను సేకరించి, వాటిని సకాలంలో అధికారులకు అందజేసేలా బిఎల్వోలు దగ్గరుండి సహాయం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :

తెలంగాణ విమోచన దినోత్సవం (ప్రజా పాలనా దినోత్సవం) పురస్కరించుకుని కెపిహెచ్బి కాలనీ 5 వ ఫేస్ లో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందనం సమర్పించారు. తెలంగాణ విమోచన, విలీన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుని, వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల స్వేచ్ఛ, సమానత్వం అత్యంత కీలకమైనవని, అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కురుమూరు వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 17




వై ఎస్ ఆర్ సి పి అధికార ప్రతినిధి వై ఎస్ ఆర్ సి పిలెజెండ్ కరుమూరు వెంకట రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని రామకృష్ణారెడ్డి (ఆర్ కె) శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి , వారి చిత్రపటాన్ని అందజేసిహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుమూరు వెంకట రెడ్డిఎల్లప్పుడూ ప్రజల కోసం పాటుపడుతూ, ప్రజలకు మరింత సేవలు అందించాలని భగవంతుడు ఆశీస్సులతో నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల తో ఉండి వారు రాజకీయంగా మరెన్నో విజయాలు సాధించి ప్రజలకు మరింత సేవలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునన్నారు. రాబోవు ఎన్నికలలో ఎమ్మెల్యేగా ,మంత్రిగాపదవులను అధిష్టించి ప్రజలకు సేవలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిమిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, భాష, రజనీకాంత్ ,ఐడియల్ కిచెన్ రాంరెడ్డి, పృథ్వి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# కొత్తూరులో ఘనంగా యువ నేత రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు







**కేక్ కట్ చేసి సంబరాలు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ**

షాద్‌నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి న్యూస్): యువ నేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కొత్తూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత, మండల పార్టీ అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి రవీందర్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. రవీందర్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వై. రవీందర్ యాదవ్ ప్రజలతో మమేకమై పనిచేసే యువ నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని అన్నారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలను తన దృష్టికి వచ్చినప్పుడు వాటి పరిష్కారం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే నాయకుడిగా రవీందర్ యాదవ్‌కు అభిమానులు, పార్టీ శ్రేణుల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

**రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ**

జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమంతో నిర్వహించారు. అనంతరం కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కడల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగగళ్ల శివకుమార్, నాయకులు గోపాల్ నాయక్, కర్రోళ్ల లక్ష్మయ్య, గోవింద్ రెడ్డి, బండి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రషీద్ ఖాన్, పీర్లగూడెం శ్రీశైలం గౌడ్, గోపి నాయక్, సతీష్ గుప్తా, శ్యామసుందర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, జంగయ్య యాదవ్, కుమార్, రవి, సభావత్ రవి, లక్ష్మణ్, రమేష్, శ్రీనుచారి, యాదయ్య, రవి, శేఖర్, కొమ్ము రవి, మొకిత్, కొమ్ము జంగయ్య, బిక్షపతి, వెంకటేష్, సిటీ కేబుల్ వెంకటేష్, రవి నాయక్, గొడుగు రవి, అమడపురం నరసింహ గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, నరసింహ గౌడ్, జంగగళ్ల ప్రవీణ్, కోస్గి యాదయ్య, భాస్కర్ గౌడ్, బండి శ్రావణ్, ప్రకాష్, గోవర్ధన్ గుప్తా, శ్రీరాముల యాదవ్, పట్నం చంద్రయ్య, మాధవ రెడ్డి, సాకలి సుధాకర్, వసుప్పుల శేఖర్, డీసీఎం బాలు, శ్రీధర్, నరసింహారెడ్డి, పి. శంకరయ్య గౌడ్, గడ్డం రమేష్, ఆనంద్ గౌడ్, ఆంజనేయులు, మురళి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్.. కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి న్యూస్):

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ప్రకటించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా నందిగామ మండల పరిధిలోని చాకల్‌దాని గుట్ట తండా గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీ తండా గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాత్లావత్ కిషన్ నాయక్‌తో పాటు మెగావత్ రవీందర్ నాయక్, జెటావత్ పరశురాం నాయక్, మల్లేష్ నాయక్, రంగాపూర్‌కు చెందిన ఆవుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ మారుమూల తండాల్లో కనీస సౌకర్యాలు, అక్షరాస్యత లేక భూమిని నమ్ముకుని కొండకోనల్లో దుర్భర జీవితం గడిపిన గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు వెనుకబడిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కూడా గిరిజనుల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలులో విఫలమయ్యాయని, సంక్షేమ పథకాల అమలులో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిషన్ నాయక్ ఆరోపించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, "మళ్లీ కేసీఆర్ సారు రావాలి.. కారు సర్కార్ రావాలి" అని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# వినాయక నవరాత్రుల్లో ఘనంగా అన్నదానం







వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ

తెలుగు జ్యోతి న్యూస్ షాపూర్‌నగర్, సెప్టెంబర్ 17

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ హెచ్ఎంటీ సొసైటీ కమిటీ హాల్‌లో వినాయక నవరాత్రుల సందర్భంగా గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎంటీ సొసైటీ కమిటీ సభ్యులు సమష్టిగా ఏర్పాట్లు చేసి వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రేమపూర్వకంగా అన్నప్రసాదాన్ని అందించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటీ సొసైటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భక్తి, సేవా భావంతో ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ సొసైటీ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా వక్ఫ్ పరిరక్షణ సమన్వయ కమిటీ సభ్యునిగా న్యాయవాది హుస్సేన్ నియామకం



దిల్ కుష్ నగర్ మసీద్ ప్రాంగణంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (తెలుగు జ్యోతి) :

జిల్లా వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ సభ్యునిగా ప్రశాంత్ నగర్ కు చెందిన (సీనియర్ ముస్లిం న్యాయవాది) హుస్సేన్ నియామకమయ్యారు. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ ప్రభుత్వ జిల్లా కలెక్టర్ ద్వారా నియామక పత్రాన్ని అందజేశారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో గల దిల్ కుష్ నగర్ లోని మసీద్ ప్రాంగణంలో ఆస్ బెస్ట్ ఆస్ కాలనీ జనరల్ సెక్రటరీ ఎండి మహమ్మద్, ముస్లిం సోదరులతో కలిసి హుస్సేన్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కు మైనార్టీ అధ్యక్షునిగా సేవలందిస్తున్నానని, అలాగే ఈ పదవి రావడానికి కారణమైన పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పజెప్పినందుకు ముస్లిం సోదరులందరికీ ఏకతాటిపై ఉంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హకీమ్, షేక్ బషీర్, యూనిస్, ఈద్ గా అధ్యక్షుదు అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వీరారెడ్డి నరేందర్‌రెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల: సెప్టెంబర్ 17

విశ్వకర్మ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల ఎన్నాచెరువు సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు, సభ్యులు, సీనియర్ నాయకులు, భక్తులతో కలిసి ఆయన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన పూజలు, ప్రత్యేక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వీరారెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, సభ్యులు, ఇతర సీనియర్ నాయకులు, స్థానిక భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్ర గణేష్ మండపాన్ని సందర్శించిన దేవేందర్‌నగర్ జేఏసీ నాయకులు



తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 17

దేవేందర్‌నగర్ జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్ ప్రత్యేక ఆహ్వానంతో రావి నారాయణరెడ్డి నగర్ లోని రుద్ర గణేష్ మండపాన్ని జేఏసీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మండపం ఉత్సవాలు భక్తుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను జేఏసీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నా ఈ సందర్భంగా

**మండప నిర్వాహకులను అభినందించడం జరిగింది.**

గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత
వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు.
రుద్ర గణేష్ యూత్ అసోసియేషన్ అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానం రుద్ర గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 శనివారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు జేఏసీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానాన్ని స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవేందర్‌నగర్ జేఏసీ సభ్యులు రుద్ర గణేష్ మండపం నిర్వాహకులు, స్థానిక యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# కె సి ఆర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన తమ్మలి బాయ్ తండా వాసులు.




తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, తమ్మలి బాయ్ తండా సర్పంచ్ అర్జున్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కె సి ఆర్ ,తాండాలకు, గూడాలకు గ్రామపంచాయతీ చేసిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి తక్కిందన్నారు. గిరిజనులకు 6 శాతం, నుంచి 10% రిజర్వేషన్ పెంచిన ఘనత కే సి ఆర్ కు దక్కిందన్నారు. ఇది దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో రాసిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. వారు గుర్తు చేస్తూ కే సీ ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తమ్మలి బాయ్ తాండా గ్రామ వాసులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జున్ నాయక్, శివన్న గూడెం సర్పంచ్ వినోద్ రాథోడ్, ఉపసర్పంచ్ శంకర్, మాజీ సర్పంచ్ ఓమిని బాయ్, గ్రామాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, గ్రామ పెద్దలు రెడ్యానాయక్, సిహెచ్ విటల్, శివ నాయక్, ప్రకాష్, శ్రీను, అంజయ్య సత్యనారి, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# వినాయక నవరాత్రుల్లో ఘనంగా అన్నదానం

**భక్తులకు అన్నప్రసాద వితరణ.. సేవాభావాన్ని చాటిన నిర్వాహకులు**

తెలుగు జ్యోతి న్యూస్ షాపూర్‌నగర్: సెప్టెంబర్ 17

వినాయక నవరాత్రుల సందర్భంగా షాపూర్‌నగర్‌లోని హెచ్‌ఎంటీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో గురువారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రమబద్ధంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు నిర్వాహకులు, అన్నదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా గణనాథుడి కృపకు పాత్రులం కావడంతో పాటు సేవాభావాన్ని చాటుకోవడం ఆనందంగా ఉందని నిర్వాహకులు, అన్నదాతలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి రాంబాటి, పరుశురాం, ఏకాంబరం గుప్త, భవాని జువెలర్స్, సజన్‌లాల్ బాటి తదితరులు అన్నదాతలుగా సహకరించారు. వారి సహకారంతో పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదం అందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్న నిర్వాహకులను స్థానికులు అభినందించారు. నవరాత్రుల





సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా భావన పెంపొందుతుందని వారు పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి: చింతకాని దళిత సంఘాల డిమాండ్....



చింతకాని సెప్టెంబర్ 18 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై విద్వేషపూర్వకంగా పుస్తకాన్ని ప్రచురిస్తున్న హమారా ప్రసాద్ అనే వ్యక్తిపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేయాలని, ఆ పుస్తకాన్ని వెంటనే బ్యాన్ చేయాలని వివిధ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేశారు.?ఈ మేరకు చింతకాని మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో హమారా ప్రసాద్‌పై కంప్లైంట్ ఇచ్చారు.రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా విద్వేషాలను రెచ్చగొడుతున్న అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు అంబేద్కర్ నాగరాజు అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు,?నారపోగు నాగయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,?శ్యామ్ సుందర్ స్వేరో స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు,?దర్శ బాలకృష్ణ బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు,?ఆదినారాయణ బిఆర్ఎస్ మండల నాయకులు,?చేపలమడుగు వీరబాబు తిరుమలాపురం సర్పంచ్,?ఎంఆర్పిఎస్ నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అంబేద్కర్ వాదులు ?అంబేద్కర్‌పై అసత్యాలు, విద్వేషాలు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని, వెంటనే సదరు ప్రచురణకర్తపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు హెచ్చరించారు.

# నాగులవంచ కళాశాలలో వీడని వివాదం విచారణాధికారిపై విద్యార్థుల తీవ్ర ఆగ్రహం!...

**ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడికి అధికారుల బాసట న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకోకి పిలుపు ఇచ్చిన విద్యార్థులు!....**

చింతకాని సెప్టెంబర్ 18 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

చింతకాని మండలం నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివాదాస్పద ఇంగ్లీష్ అధ్యాపకుడి వ్యవహారం సంచలనంగా మారింది. సంబంధిత అధ్యాపకుడిపై విచారణ చేపట్టేందుకు వచ్చిన అధికారులు సైతం ఆయనకే కొమ్ముకాస్తున్నారని, కళాశాలకు సరైన న్యాయం జరగడం లేదని విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పరీక్షల సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంగ్లీష్ అధ్యాపకుడు లీగల్ అడ్వైజర్ల సహాయంతో, ఫోన్ ద్వారా సమాధానాలు తెలుసుకుంటూ పరీక్ష రాసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ అక్రమాలకు అధికారులే ప్రత్యక్షంగా సహకరించడం దారుణమని విద్యార్థులు ఆరోపించారు.

**కలెక్టర్‌కు విన్నవించినా దక్కని ఫలితం...**

అధ్యాపకుడి అక్రమాలు, అధికారుల తీరుపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో త్వరలోనే డిప్యూటీ సీఎం,మధిర నియోజకవర్గ ప్రజాప్రతినిధి భట్టి విక్రమార్క దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు.



**క్షేత్రస్థాయిలో ప్రత్యేక విచారణ - అధికారి..**

ఆర్జేడీ ఆదేశాల మేరకు ప్రత్యేక విచారణాధికారి గురువారం నాగులవంచ కళాశాలలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. వివాదాస్పద అధ్యాపకుడు వీరాంజనేయులు అంశంపై విద్యార్థులు, కళాశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ నుంచి వివరాలు సేకరించి పూర్తి నివేదిక సిద్ధం చేశారు. విచారణ సమయంలో లీగల్ అడ్వైజర్‌ను



అనుమతించడంపై మొదట కొంత స్పష్టత లేదని, ఆర్జేడీ నిబంధనల ప్రకారం వారే సమకూర్చుకోవాలని భావించినప్పటికీ, చట్టపరమైన అనుమతులు ఉండటంతో లీగల్ అడ్వైజర్‌తో కూడిన వాంగ్మూలాన్నే స్వీకరించినట్లు విచారణాధికారి తెలిపారు."నేను ఏ ఒక్కరికీ కొమ్ముకాయను. కేవలం మౌఖిక వాంగ్మూలాలకు తావులేకుండా విద్యార్థులు, సిబ్బంది ఇచ్చిన లిఖితపూర్వక సమాచారాన్ని, విచారణలో వెలుగుచూసిన వాస్తవాలనే యథాతథంగా తుది నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తాను" అని విచారణాధికారి స్పష్టం చేశారు.ఈ వివాదం కారణంగా తమ విద్యాబోధన తీవ్రంగా దెబ్బతింటోందని విద్యార్థులు వాపోతున్నారు. వివాదాస్పద అధ్యాపకుడిని వెంటనే కళాశాల నుండి తొలగించి, ఆయన స్థానంలో అనుభవజ్ఞుడైన మంచి ఇంగ్లీష్ అధ్యాపకుడిని నియమించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## పలు గణేశుని మండపాల లో ప్రత్యేక పూజలు అన్నసమారాధన కార్యక్రమం..





**పాల్గొన్న హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్.**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి :

వినాయక చవితి నవరాత్రుల పండుగ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ బస్తీ గణేశుని మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి గౌతమ్ గౌడ్ హాజరయ్యారు. అక్కడ స్థానిక కాలనీవాసులు, పలువురు నాయకులు మరియు భక్తులతో కలిసి ఆయన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నాలు తొలగించే ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు తలపెట్టే ప్రతి కార్యం విజయవంతం కావాలని, అందరికీ శుభం కలగాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పవన్ గౌడ్, రాజారాం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ప్రైవేటు హెల్పర్ మృతి.

**రామచంద్రాపూర్లో అలుముకున్న విషాదం..**

తెలుగుజ్యోతి బచ్చన్నపేట, సెప్టెంబర్ 17 :

మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు ఓ ప్రైవేటు హెల్పర్ విద్యుదాఘాతంకు గురై మృతి చెందాడు. స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన నాచగోని ప్రభాకర్కు ముగ్గురు సంతానం, అందులో ఇద్దరు అమ్మాయిలు కాగా ఒక్క కుమారుడు అజయ్కుమార్(27) గ్రామంలో ప్రైవేటు హెల్పర్గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అందులో భాగంగానే గురువారం గ్రామానికి చెందిన పెరుమాండ్ల సిద్ధయ్య వ్యవసాయ బావి వద్ద మోటర్ నడవడం లేదని చెప్పడంతో అతని బావి వద్దకు రమేశ్ అనే వ్యక్తితో కలిసి వెల్లాడు. అక్కడ వైర్ సరి చేస్తున్న క్రమంలో కరెంటు షాక్ తగిలింది. దాంతో అజయ్కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో రమేశ్కు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడి తండ్రి ప్రబాకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. గ్రామంలో అందరితో అన్యోన్యంగా ఉంటూ కరెంటు పనులు చేసే అజయ్ అకాల మరణం



గ్రామాన్ని కలిచి వేసింది. ఆయన మృతి పట్ల బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



## మియాపూర్ చతుర్భుజ యూత్ అద్వర్యంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి ఆహ్వానం..

తెలుజ్యోతి మియాపూర్:



మియాపూర్ లక్ష్మి నగర్ చతుర్భుజ యూత్ కమిటీ సభ్యులు అంజి, కేశవ, అరుణ్, వెంకట్, జాన్సన్, సాయి మర్యాదపూర్వకంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్, దోప్పలపూడి వినోద్ చౌదరిల ని కలిసి శ్రీ వినాయక చతుర్థి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మి నగర్‌లో నిర్వహించనున్న శ్రీ వినాయక చతుర్థి మహోత్సవాలు మరియు అన్నదాన కార్యక్రమానికి హాజరై, కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా యూత్ అసోసియేషన్ సభ్యులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు దోప్పలపూడి వినోద్ చౌదరి లని సాదరంగా ఆహ్వానించారు.

# పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని గుర్తుచేశారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు. సమ్మక్క--సారలమ్మల పోరాటం నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం అని కితాబిచ్చారు. ఆ సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

**నిజాం పాలనలో పురోగతి..**

'భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. కానీ అప్పటి హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలోనే కొనసాగింది. నిజాం పాలనలో హైదరాబాద్ పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో పురోగతి సాధించింది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచస్థాయి గుర్తింపును అందుకుంది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణిచివేత తీవ్రంగా ఉండేది. చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, అనభేరి ప్రభాకర్‌రావు, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు పోరాటాలకు నాయకత్వం వహించారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, పోరాటాల నేపథ్యంలో ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టారు. ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైంది. అది నిజాం పాలకుల అధికారం ముగిసిన రోజు మాత్రమే కాదు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం. అందుకే సెప్టెంబర్ 17ను మనం 'ప్రజా పాలన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం'అని రేవంత్ రెడ్డి వివరించారు.

**వరంగల్‌లో టిమ్స్ ఆసుప్రతి..**

ఆరోగ్య రంగానికీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. 'అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. వరంగల్‌లో 2,000 పడకలతో టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తాం. రూ.38,595 కోట్లతో 122.9



కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపించాం. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాలకు అనుమతులు సాధించాం. హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలనే లక్ష్యంతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రారంభించాం. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తాం'అని తెలిపారు.

**రహదారులు అభివృద్ధికి సూచిక..**

డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీలో టీసీఎస్ రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ నిర్మించేందుకు ముందుకు వచ్చింది. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అమెజాన్ ఇప్పటికే డేటా సెంటర్ నిర్మాణం చేపట్టింది. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, హైదరాబాద్--నాగపూర్, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--విజయవాడ పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ఆర్అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ పరిధిలో రూ.6,294 కోట్లతో రహదారి పనులు చేపడుతున్నాం'అని సీఎం వివరించారు.

**సీఎం ఇంకా ఏమన్నారంటే...**

తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి. ఒకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళా మార్టులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులతో మహిళల ఆదాయం పెంచుతున్నాం. మహిళను కేవలం లబ్ధిదారుగా కాకుండా.. ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా నిలబెట్టాలన్నదే మా లక్ష్యం.

కుల, మత భేదాలు లేకుండా పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం.

ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయటపడేశాం. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశాం.

ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ప్రారంభించాం.

ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే ఆహార కల్తీని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని సీఎం తేల్చిచెప్పారు. అందుకే టీజీ సేఫ్ ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.

# నాటి అసంఖ్యాక సవాళ్లకు హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

-మొదటిపేజీ తరువాయి

రచయితలు, సామాజిక, రాజకీయ కార్యకర్తలు, రైతులు సహా సామాన్య పౌరులు కూడా ఈ పోరాటంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ఈ క్రమంలో అనేకమంది కఠిన కారాగార వాసం, హింస, అంతులేని వ్యక్తిగత కష్టనష్టాలకు గురయ్యారని తెలిపారు. రామ్‌జీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ వంటి దేశభక్తులకు ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించారు. గురువారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవంలో రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**ఏకీకృత సమైక్య భారత్‌కు పటేల్ పునాది**

'స్వతంత్ర భారత చరిత్రలో ఓ కీలక ఘట్టానికి హైదరాబాద్ సంస్థాన విమోచనం ముగింపు పలికింది. జాతీయ సమగ్రత, సార్వజనీనతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం మనకు గుర్తుచేస్తుంది. ఈ సంస్థాన విమోచనం ద్వారా బలమైన, ఏకీకృత సమైక్య భారత దేశానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన పునాది వేశారు. దేశ ఐక్యత కోసం పౌరులందరూ ఒకే రీతిలో ఉండాల్సిన అవసరం లేదు. భిన్న భాషలు, విభిన్న సంప్రదాయాలు, విశ్వాసాలు గలవారై ఉండవచ్చు. అదేవిధంగా భిన్న రాజకీయ అభిప్రాయాల గలవారూ ఉండొచ్చు. అంతిమంగా రాజ్యాంగం, సార్వకచిమాధికారం ప్రజలకే చెందుతాయన్న వాస్తవమే వారిని ఏకతాటిపై నిలుపుతుంది. నేటి వేడుక ఒక చారిత్రక తేదీ సంస్మరణకు మాత్రమే పరిమితం కాబోదు. ఇది భారత ప్రగతి ప్రస్థానాన్ని, దేశ సమైక్యతను సమున్నతంగా నిలిపే విలువలను గుర్తుచేసే సందర్భం.

**కేంద్ర బలగాల కీలక పాత్ర**

1947--1948 మధ్యకాలంలో దేశ నిర్మాణంలో కేంద్ర బలగాలు ఎంతో కృషి చేశాయి. నక్సల్ రహిత భారత్, ప్రతి రాష్ట్రం ప్రశాంతంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఉండాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం.. విజన్. ఇందులో భాగంగా నక్సలిజం నిర్మూలనలో కూడా ఈ బలగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో వామపక్ష తీవ్రవాదమైన నక్సలిజం దేశంలో అంతమైంది. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పూర్తిగా కనుమరుగైన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రంలోని యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. తర్వాత సంస్థానాల ఏకీకరణకు పటేల్ ఎనలేని కృషి చేశారు. తదుపరి తరంలో నేడు 'వికసిత భారత్--2047'దిశగా ప్రస్థానానికి ప్రధాని మోదీ సమర్థ సారథ్యం వహిస్తున్నారు..'అని ఉప రాష్ట్రపతి చెప్పారు.




**హైదరాబాద్‌కు, జోద్‌పూర్‌కు మధ్య అనుబంధం: షెకావత్**

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్వాతంత్ర్య దినోత్సవం కాదు..సంకల్ప దినోత్సవం. జాతీయ ఏకతా దినం. హైదరాబాద్ విమోచన దినోత్సవం నుంచి ప్రేరణ పొంది సంకల్పబద్ధంగా ముందుకు సాగి, దేశం వికసిత్ భారత్ వైపు సాగేందుకు సంకల్పం ఉపకరిస్తుంది. దేశంలో అంతే ముఖ్యమైన పరివర్తన ఇప్పుడు మోదీ నేతృత్వంలో సాగుతోంది. సర్దార్ పటేల్ సాహసోపేత 'ఆపరేషన్ పోలో'అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. ఇందులో నా స్వస్థలం జ్యోద్‌పూర్‌కు చెందిన సైనిక యోధులు, మా పూర్వీకులు, కుటుంబీకులు కూడా పాల్గొనడం నాకెంతో గర్వకారణం. ఆ విధంగా హైదరాబాద్‌కు జ్యోద్‌పూర్‌కు మధ్య విడదీయరాని బంధం ఉంది. నేను ఇక్కడికి జోద్‌పూర్ ప్రతినిధిగా వచ్చా..'అని షెకావత్ అన్నారు.

**వికసిత్ భారత్ దిశగా పునరంకితం కావాలి: గవర్నర్**

గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తూ..జాతీయ చరిత్రలో హైదరాబాద్ విమోచన అత్యంత విశిష్టమైన, చారిత్రాత్మక దినమని చెప్పారు. నాటి పోరాటాలు, పూర్వీకులు పడిన కష్టనష్టాలు, బలిదానాలను నేటి యువత అర్థం చేసుకుని.. ఆ అనుభవాలు, వీరసైనికుల పోరాటం, త్యాగాల పునాదిగా వికసిత్ తెలంగాణ తద్వారా వికసిత్ భారత్ సాధన దిశగా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

**వాళ్లెందుకు పోరాడాల్సి వచ్చింది: కిషన్‌రెడ్డి**

'నిజాం మంచి వాడని పాలకులు అంటున్నారు. అద్భుతమైన పాలన అందించి ఉంటే వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి ఎంతోమంది మహానుభావులు నిజాం అణచివేతకు వ్యతిరేకంగా ఎందుకు పోరాడాల్సి వచ్చింది?..'అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాంను కీర్తించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**రజాకార్ల ఆగడాలను కప్పిపుచ్చే ప్రయత్నం: బండి**

రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు నిజాం గొప్పోడనే పరిస్థితి రావడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో రజాకర్ల అఘాయిత్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**జాతీయ జెండా ఆవిష్కరించిన ఉప రాష్ట్రపతి**

తొలుత పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద ఉప రాష్ట్రపతి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాగా కేంద్ర బలగాలకు సంబంధించిన 10 బృందాలు డప్పు, డోలు, కోలాటం, గుస్సాడి, శివసత్తులు, లంబాడీ, బతుకమ ?మ, పేరిణి శివతాండవం కళా, నృత్యరూపాల ప్రదర్శించాయి. ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టులో పలువురు నేతలు, అధికారులు ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

## 'మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది'

ఢిల్లీ : ఈ నెలాఖరుకు పార్టీ పదవులు, కార్పొరేషన్లు, డైరెక్టర్లు, డీసీసీ బ్యాంక్ చైర్మన్లు, డీసీసీ పదవులు భర్తీ చేస్తామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో పలు విషయాలను పంచుకున్నారు మహేష్ కుమార్ గౌడ్. ఈ క్రమంలోనే తన మంత్రి పదవి గురించి కూడా కాస్త భిన్నంగా స్పందించారాయన. తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదని, అయినా మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దదే అంటూ సరదాగా వ్యాఖ్యానించారు మహేష్‌గౌడ్. 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం. ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత. తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం. ఇచ్చిన హామీలు అమలు చేస్తాము....8 లక్షల కోట్లకు అప్పు కడుతున్నాం. కేటీఆర్ వాళ్ళ తాతలు ఇచ్చిన భూమి అంటున్నారు చూపెట్టండి. ప్రజా జీవితంలో వచ్చిన తర్వాత లెక్కలు అఫిడవిట్ లో చూపెట్టాలి. రాజకీయాలను వ్యాపారం చేస్తామంటే జనం అన్ని గమనిస్తున్నారు. అందరూ కూడా ప్రజా రాడార్‌లో ఉన్నారు. కాంగ్రెస్ దళితులను రాష్ట్ర పతులను,కేంద్రమంత్రులు చేసింది. ఇందిరాగాంధీ కోరుకున్నదే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారు. దళితులకు భూములు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ నేతల ప్రాపర్టీ ఉంటే బయట పెట్టండి.. చర్యలు ఉంటాయి. 2014 నుంచి 2025 వరకు భూ దోపిడి జరిగింది. 22ఏ కారణంగా ఎవరు ఇబ్బంది పడొద్దు అది పార్టీ పాలసీ' అని పేర్కొన్నారు.

## డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

-మొదటిపేజీ తరువాయి

చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా పోస్టుద్వారా అర్హత ధ్రువీకరణపత్రాలు జతపరిచి ఫారం 8 సమర్పించాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

ముఖ్యమైన తేదీలు ఇవే :

ఓట్ల నమోదుకు నోటిఫికేషన్ – సెప్టెంబర్ 28

పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ – నవంబర్ 6 వరకు

ముసాయిదా ఓటరు జాబితా విడుదల – నవంబర్ 25

అభ్యంతరాల స్వీకరణ – నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు

పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల – డిసెంబర్ 30

**గ్రాడ్యుయేట్స్ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్**

అధికార కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి వచ్చే ఏడాది మార్చి నాటికి ఎన్నికలు జరగాల్సి ఉంది. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎలక్షన్లు జరగాల్సి ఉంది. ప్రస్తుతం ఈ రెండు స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం 2027 మార్చి 29వ తేదీతో ముగియనుంది. అయితే ఎన్నికల ప్రక్రియకు ముందే గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర ప్రక్రియలు మొదలు కావాల్సి ఉంటుంది. పట్టభద్రుల నియోజకవర్గాల ఓటర్ల జాబితా సవరణకు నవంబర్ 1 అర్హత తేదీగా ఎన్నికల సంఘం నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. 2023 డిసెంబర్‌లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, ఈ ఎన్నికలు ప్రభుత్వ పాలనపై గ్రాడ్యుయేట్ల అభిప్రాయాన్ని ప్రతిబింబించే ఎన్నికలుగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగాలు, విద్య, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ నియామకాలు, యువతకు సంబంధించినటువంటి అంశాలు గ్రాడ్యుయేట్? ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది. దీంతో ఈ రెండు స్థానాలను హస్తం పార్టీ, ప్రభుత్వం రెండూ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించినట్లుగా ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నల్గొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో గత ఎన్నికల సమీకరణాలు కీలకంగా మారాయి.

## ఫామ్ హౌస్‌లో సగానికిపైగా స్వాధీనం ఖాయం?

**మెదక్, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా అత్యంత ఆసక్తికరమైన, అంతకుమించి రహస్యమైన కేంద్రం ఏదైనా ఉందంటే అది సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్. ప్రారంభంలో కొద్దిపాటి ఎకరాల విస్తీర్ణంలో, కేవలం రెండు అంతస్తుల సాధారణ గెస్ట్‌హౌస్‌తో మొదలైన ఈ వ్యవసాయ క్షేత్రం.. కాలక్రమేణా వేల మీటర్ల పొడవాటి ప్రహరీ గోడలు, పటిష్టమైన నిఘా వ్యవస్థ, అత్యాధునిక రాజభవన సముదాయాలతో ఒక అభేద్యమైన కోటలా రూపాంతరం చెందింది. పార్టీలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం కేవలం ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన షెడ్డు వరకే అనుమతి ఉంటుంది. లోపల కనుచూపు మేరలో విస్తరించి ఉన్న ఆకుపచ్చని తోటలు, నిర్మాణాల లోగుట్టు సొంత పార్టీ శ్రేణులకు కూడా చిక్కేది కాదన్నది బహిరంగ సత్యం. పాలనా పగ్గాలు చేతిలో ఉన్నప్పుడు ఫామ్‌హౌస్ కేంద్రంగా సాగిన పాలన పై నిరంతరం ఎదురుదాడి చేసిన విపక్షాలకు, అది ఎప్పుడూ ఒక ఛేదించలేని రహస్య కేంద్రంగానే మిగిలిపోయింది.ఈ సుదీర్ఘ మిస్టరీకి తెరదించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా విచారణాస్త్రం సంధించడంతో ఎర్రవల్లి కోట చుట్టూ ఉన్న పొగమంచు వీడబోతోంది. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం అసలు పరిమాణం ఎంత? అందులో కేసీఆర్ స్వయంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి ఎంత? కౌలు పేరిట చేజిక్కించుకున్నది ఎంత? బినామీల పేరిట చుట్టుపక్కల విస్తరించిన భూభాగం ఎంత? అన్న లెక్కలు తేల్చేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఫామ్‌హౌస్ పరిధి సుమారు 700 ఎకరాలకు పైగా విస్తరించి ఉందని, అందులోనే ఏకంగా 340 నుంచి 388 ఎకరాల మేర అసైన్డ్, ప్రభుత్వ భూమి కలిసిపోయి ఉందన్న రేవంత్ ఆరోపణలతో అధికార యంత్రాంగం సమగ్ర భూ సర్వేకు నడుం బిగించింది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ విభాగాలకు 30 రోజుల స్పష్టమైన డెడ్‌లైన్ విధించడం ఈ విచారణ తీవ్రతను స్పష్టం చేస్తోంది.ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి ఆస్తిపాస్తుల పరిశీలన మాత్రమే కాదు. ల్యాండ్ సీలింగ్ చట్టం, ధరణి పోర్టల్ సమగ్రతపై జరుగుతున్న అతిపెద్ద న్యాయ-పరిపాలనా పరీక్ష. తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక కుటుంబ యూనిట్‌కు గరిష్ఠ పరిమితి ఉండగా, కేసీఆర్ కుటుంబం అధికారికంగానే దాదాపు 439 ఎకరాలను ఎలా కలిగి ఉందన్న సాంకేతిక చిక్కును కాంగ్రెస్ ప్రభుత్వం లేవనెత్తుతోంది. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా రికార్డులను నిషేధిత జాబితా నుంచి తొలగించారా? స్థానిక రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములకు చట్టబద్ధమైన బదలాయింపులు జరిగాయా? లేక అధికార బలాన్ని అడ్డం పెట్టుకుని హద్దులు విస్తరించారా? అనే అంశాలపై డ్రోన్ సర్వేలు, పాత పహాణీల రికార్డులు పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూసే అవకాశముంది.ఒకవేళ విచారణలో ప్రభుత్వ, అసైన్డ్ భూముల ఆక్రమణ నిజమని తేలితే, వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని దళిత, పేద వర్గాలకు పంచుతామన్న ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ అధినేతను ఆత్మరక్షణలోకి నెడుతుంది. ఇన్నాళ్లూ ప్రగతిశీల వ్యవసాయం , ఆధునిక సేద్యం పేరుతో ప్రచారం చేసుకున్న మోడల్ ఫామ్‌హౌస్ వెనుక అసలు కథ ఏమిటన్నది ఇప్పుడు అధికారిక డాక్యుమెంట్ల సాక్షిగా బట్టబయలు కానుంది. రేవంత్ ప్రభుత్వం వేసిన ఈ దూకుడు అడుగుతో, దశాబ్ద కాలంగా ఎవరికీ అంతుచిక్కని కేసీఆర్ ఫామ్‌హౌస్ రహస్యాలు ప్రజాక్షేత్రంలో బట్టబయలయ్యే ఘట్టం సమీపించినట్లే కనిపిస్తోంది.

## మోడీ జీవితంలో అరుదైన రికార్డ్స్

**న్యూఢిల్లీ :** సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో మొదటిది ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో 'సేవా సంకల్ప అభియాన్' (సేవా సంకల్ప ఉద్యమం). ఈ సందర్భంగా రోడ్లు, మురుగునీటి పారుదల, విద్య, విద్యుత్ వంటి పలు ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని, ఢిల్లీలోని 'దర్భవాయి మార్గం' (కర్తవ్య మార్గం) వెంబడి 1.25 లక్షల ఆశీర్వాద దీపాలను వెలిగించారుప్రధాని మోదీ రాజకీయ జీవితం విషయానికి వస్తే, ఆయన అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2014 నుండి భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014లో లోక్‌సభ ఎన్నికలలో గెలిచి ఆయన తొలిసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ పరంపర ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి చెందిన కొన్ని ముఖ్యమైన రికార్డులు, విజయాలను పరిశీలిద్దాం.

వరుసగా అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రి రికార్డు: 2026 జూన్ 10న, ప్రధానమంత్రి మోదీ వరుసగా 4,399 రోజుల పాటు ప్రధానమంత్రిగా పనిచేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల రికార్డును అధిగమించారు. దీంతో ఆయన అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రి అయ్యారు.

ప్రభుత్వాధినేతగా సుదీర్ఘ పదవీకాలం: 7 అక్టోబర్ 2001న నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా మొత్తం సుమారు 25 సంవత్సరాల పాటు ప్రభుత్వాధినేత పాత్రను పోషించారు. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికలలో విజయం: 2014 నుండి నరేంద్ర మోదీ వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికలలో తన పార్టీ, కూటమికి నాయకత్వం వహించారు. ఈ ఎన్నికల తరువాత ఆయన వరుసగా మూడవసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీంతో లోక్‌సభలో ఆయనకు ఇది వరుసగా మూడవ విజయం. గుజరాత్‌కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు: నరేంద్ర మోదీ అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈ కాలంలో, ఆయన నాయకత్వంలో బీజేపీ రాష్ట్రంలో వరుస ఎన్నికల విజయాలను సాధించింది. విదేశీ పురస్కారాల రికార్డు: ప్రధానమంత్రి మోదీ వివిధ దేశాల నుండి 30కి పైగా ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. విదేశాల నుండి ఒక భారత ప్రధానమంత్రికి లభించిన అత్యధిక విదేశీ పురస్కారాలు ఇవే. వీటిలో సియోల్ శాంతి బహుమతి, ఫిలిప్ కోట్లర్ ప్రెసిడెన్షియల్ అవార్డు, ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు (ఆఫ్ఘనిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం), సౌదీ అరేబియా రెండవ అత్యున్నత పౌర పురస్కారం, ఈజిప్ట్ అత్యున్నత పౌర పురస్కారం వంటివి ఉన్నాయి.

# కేపీహెచ్‌బీలో ఆర్గానిక్ క్రీమరీ లో సందడి చేసిన సినీనటి శ్రీముఖి...

**ఐస్ క్రీమ్ అంటే నాకు చాలా ఇష్టం నేను రోజు తింటా...**

**తెలుగు జ్యోతి సెప్టెంబర్ 17హైదరాబాద్, సెప్టెంబర్ 2026:**

ప్రీమియం ఐస్‌క్రీమ్ లాంజ్‌గా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆర్గానిక్ క్రీమరీ హైదరాబాద్‌లో తన విస్తరణను కొనసాగిస్తోంది. కేపీహెచ్‌బీలో ఇప్పటికే ఉన్న అవుట్‌లెట్ పక్కనే దాదాపు మూడు రెట్లు పెద్ద స్పేస్‌లో కొత్త అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేసింది. ప్రముఖ యాంకర్, నటి శ్రీముఖి ఈ కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించారు.ఆర్గానిక్ క్రీమరీ కేవలం ఐస్‌క్రీమ్ అందించే ప్రదేశంగా కాకుండా, ప్రీమియం ఐస్‌క్రీమ్ లాంజ్ అనుభూతిని అందించేలా అవుట్‌లెట్లను రూపొందిస్తోంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, పిల్లలతో కలిసి సౌకర్యంగా కూర్చొని ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదించేలా ప్రత్యేక వాతావరణాన్ని కల్పిస్తోంది.

వినియోగదారులకు ఎప్పటికప్పుడు కొత్త రుచులను పరిచయం చేయడంలో భాగంగా ఆర్గానిక్ క్రీమరీ వివిధ కొత్త ఫ్లేవర్స్, సండేస్, డెజర్ట్ కాన్సెప్ట్‌ను అందిస్తోంది. ఇటీవల సీరియల్ నటి కావ్య శ్రీ చేతుల మీదుగా పరిచయం చేసిన లిగాజర్ కా హల్వా సండేలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ గాజర్ కా హల్వా రుచిని ఐస్‌క్రీమ్‌తో మేళవించి ఈ డెజర్ట్‌ను రూపొందించారు.అదేవిధంగా ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మ చేతుల మీదుగా లాంచ్ చేసిన కుక్కి తీయరీ సండే కూడా కస్టమర్లను ఆకట్టుకుంటోంది. వెచ్చని కుకీ, ఐస్‌క్రీమ్, క్యారమెల్ కలయికతో ఈ ప్రత్యేక డెజర్ట్‌ను రూపొందించారు. ప్రస్తుతం సీజనల్‌గా లభిస్తున్న సీతాఫల్ ఐస్‌క్రీమ్‌లికు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని రైతుల నుంచి నేరుగా సీతాఫల్‌ను సేకరించి, సహజమైన పల్ప్, రుచిని ఉపయోగించి ఈ ఫ్లేవర్‌ను తయారు చేస్తున్నట్లు సంస్థ పేర్కొంది.ఆర్గానిక్ క్రీమరీ వెనుక ఉన్న లిఐశ్వర్క్ ఆర్గానిక్ ఐస్క్రీమ్ లి బ్రాండ్ కూడా రైతులతో నేరుగా అనుసంధానమై సహజమైన, నాణ్యమైన పదార్థాలను సేకరిస్తోంది. కర్ణాటక, పొల్లాచ్చి నుంచి వనిల్లా, మహబూబ్‌నగర్ నుంచి సీతాఫల్, ఉలవపాడు నుంచి బంగినపల్లి మామిడి వంటి పదార్థాలను నేరుగా ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తూ »»Farm to Scoop ' కాన్సెప్ట్‌ను ముందుకు తీసుకెళ్తోంది. బెల్లం, కొబ్బరి చక్కెర, పామ్ షుగర్, ఖాండ్సారీ, బ్రౌన్ షుగర్ వంటి వివిధ తీపి పదార్థాలతో రూపొందించిన ఫ్లేవర్స్‌తో పాటు లిజీరో షుగర్ ఆప్షన్స్‌లినుకూడా అందుబాటులో ఉంచింది. ఆర్గానిక్ క్రీమరీ ప్రత్యేకంగా నాణ్యమైన పదార్థాలు, సరైన ఫార్ములేషన్‌పై దృష్టి పెడుతున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ప్రామిస్‌ను ఫౌండర్ సుహాస్ బి. శెట్టి కస్టమర్లకు అందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటు విజయవాడ, బెంగళూరు నగరాల్లోనూ ఆర్గానిక్ క్రీమరీ తన ప్రెజెన్స్‌ను విస్తరిస్తోంది. కొత్త ఫ్లేవర్స్, సండేస్, మెరుగైన కస్టమర్ ఎక్స్‌పీరియన్స్‌తో మరింత మంది వినియోగదారులకు చేరువవుతోంది. కేపీహెచ్‌బీలో కొత్త అవుట్‌లెట్ ప్రారంభంతో ఆర్గానిక్ క్రీమరీ ప్రయాణంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. విశాలమైన స్పేస్‌లో మరింత సౌకర్యంగా తమకు ఇష్టమైన ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదించే అవకాశం కస్టమర్లకు అందుబాటులోకి వచ్చింది.

కొత్త రుచులు.. సహజమైన పదార్థాలు.. ప్రీమియం అనుభూతి ఇదే ఆర్గానిక్ క్రీమరీ ప్రత్యేకత.






# సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్



సెమీకండక్టర్ రంగంలో భారత్ శరవేగంగా ముందుకు వెళ్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ చిప్ తయారీకి కొత్త, నమ్మకమైన కేంద్రాల అవసరం పెరుగుతున్న సమయంలో భారత్ గ్లోబల్ హబ్?గా సిద్ధమవుతోందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని, దీంతో ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దిల్లీలో గురువారం ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

**చిప్ తయారీకి భారత్**

సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ దేశాలు కొత్త, విశ్వసనీయ ప్రాంతాలను వెతుకుతున్నాయని మోదీ చెప్పారు. భారత్ కూడా చిప్ తయారీకి ప్రాధాన్య కేంద్రంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. తయారీదారులు విజయవంతం కావడానికి అవసరమైన విధానాలు, నిబంధనలు, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని ప్రధాని వెల్లడించారు. రానున్న దశలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. చిప్ డిజైన్, అసెంబ్లీకి మాత్రమే పరిమితం కాకుండా, చిప్ తయారీ, అధునాతన ప్యాకేజింగ్, పరికరాలు, ముడి పదార్థాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాలను కలిపి పూర్తి సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని వివరించారు.

**మిషన్ 2.0కు భారీగా నిధులు**

భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద ప్రభుత్వం కేటాయింపులను భారీగా పెంచిందని మోదీ తెలిపారు. మొదటి దశలో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న కేటాయింపులను 13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. దేశంలో సెమీకండక్టర్ రంగం ఎదగడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు కొత్త కంపెనీలు, ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కొన్ని ప్రాంతాలపై ఉన్న ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో భారత్‌కు ఇది ఒక పెద్ద అవకాశంగా మారుతుందని చెప్పారు.

**15 రోజుల్లోనే!**

భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో గత 15 రోజుల పరిణామాలను చూస్తే అర్థమవుతుందని మోదీ అన్నారు. సెప్టెంబర్‌లో ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ జరిగిందని గుర్తుచేశారు. అక్కడ ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటం టెక్నాలజీల ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చ జరిగిందన్నారు. అదే సమయంలో దేశంలో సుమారు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సరుకు రవాణా వేగం పెరుగుతుందని, లాజిస్టిక్స్ మరింత మెరుగవుతాయని తెలిపారు. మెరుగైన రవాణా వ్యవస్థ తయారీ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందని మోదీ చెప్పారు.

**ఆర్థిక వృద్ధి- ప్రపంచ నమ్మకం**

భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని అన్నారు. అదే సమయంలో ప్రపంచ దేశాలకు భారత్‌పై ఉన్న విశ్వాసం కూడా పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుత సవాళ్ల మధ్య కూడా దేశం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన రేటింగ్ సంస్థ జేసీఆర్ఏ భారత్ రేటింగ్‌ను పెంచిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌లో తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ సరఫరా వ్యవస్థలో కీలక భాగస్వామిగా ఎదగడానికి సెమీకండక్టర్ రంగం ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు.

**విశ్వకర్మ జయంతి- సెమీకాన్‌కు అనుసంధానం**

విశ్వకర్మ జయంతి రోజున సెమీకాన్ ఇండియా కార్యక్రమం జరగడం ప్రత్యేకమని ప్రధాని అన్నారు. సృష్టి, నిర్మాణానికి విశ్వకర్మ ప్రతీకగా భారత సంప్రదాయంలో భావిస్తారని చెప్పారు. ఒకవైపు శతాబ్దాల నాటి నిర్మాణ సంప్రదాయం, మరోవైపు 21వ శతాబ్దపు సాంకేతికత, ఆలోచన ఈ రెండింటి కలయికే ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ లక్ష్యానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు దిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో సెమీకాన్ ఇండియా 2026 జరుగుతోంది. సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్ అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ సెమీకండక్టర్ రంగానికి చెందిన కంపెనీలు, నిపుణులు, పెట్టుబడిదారులు ఇందులో పాల్గొంటున్నారు.

## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని క్షేత్రస్థాయిలో దృఢంగా అమలు చేయడం దేశంలోనే తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాకుండా నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సమాధానాలను ఇచ్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ హయాంలోనే దేశంలో నక్సలిజం నిర్మూలించామని గుర్తు చేశారు. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. అలాగే దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా అమిత్ షా ప్రస్తావించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానం క్షేత్రస్థాయిలో అమలు కావడాన్ని దేశం మొదటిసారిగా చూసింది. ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాలు జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ ఇక కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని నిరూపించాయి. నిర్ణయాత్మకమైన సమాధానాలను ఇస్తుందని ప్రపంచానికి చాటిచెప్పాయి. దేశంలో అంతర్గత తిరుగుబాట్లను సమర్థవంతంగా అదుపు చేశాం. అలాగే దీర్ఘకాలిక ప్రాదేశిక, జాతిపరమైన సమస్యలు పరిష్కారం దిశగా సాగుతున్నాయి. నక్సలిజాన్ని నిర్మూలించాం. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయి. దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయి. దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత అనేది ఒక కీలకమైన పునాది. "

**కర్ణాటక ప్రజలకు షా శుభాకాంక్షలు**

మరోవైపు, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాంలు, రజాకార్ల క్రూర పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు కేంద్ర హోం అమిత్ షా నివాళులర్పించారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రజలకు హైదరాబాద్ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినం భావి తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల స్ఫూర్తిని నిరంతరం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. "హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు. అవిభక్త భారతదేశాన్ని నిర్మించే క్రమంలో నిజాంలు, రజాకార్ల క్రూర పాలనను అంతం చేసిన స్వేచ్ఛా కాంక్ష, దేశభక్తి అనే అజేయమైన స్ఫూర్తిని ఈ రోజు భావి తరాలకు గుర్తుచేస్తూనే ఉంటుంది. స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు వందనాలు." అని ఎక్స్‌లో అమిత్ షా మరో పోస్ట్ పెట్టారు.

**ప్రధానికి ముర్ము, చంద్రబాబు, పవన్ పుట్టినరోజు శుభాకాంక్షలు**

మరోవైపు, గురువారం నరేంద్ర మోదీ పుట్టిన రోజు కావడంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన 25 ఏళ్లలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుపరిపాలనను అందించారని నరేంద్ర మోదీని ముర్ము కొనియాడారు. ఎన్నో నూతన ప్రమాణాలను నెలకొల్పారని ప్రశంసించారు. ఈ ప్రజా సేవను మరింతకాలం కొనసాగించేలా మోదీ మరింత ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ఒక గొప్ప ప్రజాదరణ పొందిన ప్రధానిగా దేశాన్ని నడిపించడం వరకు 25 ఏళ్ల మోదీ ప్రజాసేవ భారత్ అభివృద్ధి ప్రయాణానికి నూతన వేగాన్ని ఇచ్చిందన్నారు. మోదీ సేవాగుణం, సంకల్పం, సుపరిపాలన, విజన్ దేశంలోని 140 కోట్ల మంది ప్రజల్లో స్ఫూర్తి నింపుతోందని అభిప్రాయపడ్డారు. భరతమాత సేవలో నిరంతరం శ్రమిస్తున్న మోదీకి వేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు.

**మోదీకి దేవేగౌడ బర్త్ డే విషెస్**

ప్రధాని నరేంద్ర మోదీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అధినేత హెచ్‌డీ దేవెగౌడ. గురువారం మోదీ జన్మదినం కావడంతో విషెష్ చెబుతూ ఓ లేఖను రాశారు. దీన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో షేర్ చేశారు. నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం జీవించాలని, ఆరోగ్యంగా ఉండాలని దేవెగౌడలో లేఖలో ఆకాంక్షించారు. దేశాన్ని ముందుకు నడిపించడంలోనూ, దేశ సేవలోనూ నిరంతరం శక్తిని కలిగి ఉండాలని అన్నారు.

## '140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం'

రష్యా నుంచి మురు కొనుగోలు చేసే దేశాలపై సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించటంపై భారత్ దీటుగా స్పందించింది. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను కాపాడటానికి కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్- ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జీవవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సెప్టంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

**కొనసాగుతున్న ఆపరేషన్**

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. హతమైన వారి గుర్తింపు, ఇతర వివరాలపై అధికారికంగా మరింత సమాచారం వెలువడాల్సి ఉంది.

**లష్కరే ఉగ్రవాది హతం**

ఇటీవల దక్షిణ కశ్మీర్‌లోని సైద్‌పొరా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా (రాజు) ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. జులై 8న ఐదు రోజుగా దాక్కొని ఉన్న ఎల్?ఈటీ ఉగ్రవాదని ఎన్?కౌంటర్?లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించాయి. ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి జల్లెడ పట్టాయి. రాత్రి వేళల్లో సైతం ఆపరేషన్ నిరాటంకంగా కొనసాగేలా ఆ ప్రాంతమంతా ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే జులై 8 ఉదయం ఉగ్రవాదులు బలగాలకు తారసపడగా కాల్పులు జరిపారుయ. వాటికి ప్రతిగా భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం సమీపంలో ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ గనీగా గుర్తించారు. ఘటనాస్థలికి సమీపంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి గుర్తించినట్లు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఉగ్రవాది లతీఫ్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మేలో దేశాన్ని కుదిపేసిన పుల్వామా ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి అర్జుమంద్ గుల్జార్ అలియాస్ బుర్హాన్ హంజా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా గాయ పడిన హంజా, రావల్పిండి కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223